

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో

## కాంగ్రెస్‌దే విజయం

2వ పేజీలో..

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 28, మే 2025

పేజీలు: 04

# పదును తగ్గిన కొడవలి

## యాంత్రీకరణతో కనుమరుగు

## ఆధరణ తగ్గుతున్న వైనం..

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ ఒరుగంటి సైదులు)-మే 27:

ఒకప్పుడు వ్యవసాయంలో కొడవలి ముఖ్యమైన పనిముట్టు. పొలం గట్లవెంబడి మొలిచిన గడ్డిని తీయడానికి. పంట కోయడానికి. కలుపు మొక్కలు తీయడానికి అనేక పనులు చేసేందుకు కొడవలిని వాడేవారు. గతంలో చేతితో కొడవలి లేకుండా రైతు కనిపించే వాడే కాదు. ఉదయాన్నే చద్దన్నం తిని భుజాన తుండు వేసుకొని చేతిలో కొడవలి పట్టుకొని పొలానికి వెళ్లి తిరిగి వచ్చేంతవరకు రైతు జీవితంలో కొడవలి భాగమై ఉండేది. కొడవలితో రైతులకు అంతటి అనుబంధం ఉండేది. నేడు ఆ పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదు. ప్రముఖ పాత్ర పోషించిన కొడవలి క్రమంగా తన బాధ్యత నుంచి దూరమైపోతుంది.

మిగతా 2లో..



# జనభేరి మోగించి సమస్యలు పరిష్కరించుకుందాం..

- నేడు వనపర్తిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి
- జిల్లా ప్రజలకు రాచాల పిలుపు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 27:

ప్రజా సమస్యల పరిష్కారం.. హక్కుల సాధనకై బుధవారం నిర్వహిస్తున్న జనభేరి బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జనభేరి బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజాక్షేత్రంలో తిరిగినప్పుడు వనపర్తి జిల్లా పరిధిలో మా దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రజల సమక్షంలో తెలపాలనే ఉద్దేశంతో జనభేరి సభను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మరియు గుర్తించిన సమస్యలను ప్రజల ముందు ఉంచుతామని, జనభేరి మోగించి.. ప్రభుత్వంతో సమస్యలను పరిష్కారం చేయించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా బీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, పలు ప్రజా సంఘాల నాయకులు జరవుతున్నారన్నారు. ప్రముఖ జానపద గాయకుడు జంగిరెడ్డి, ఢీ షో విన్నర్ జానులిరి కళా బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, మిగతా 2లో..



# పదును తగ్గిన కొడవలి



(మొదటిపేజీ తరువాయి..)

**వరికోత యంత్రాలు రాకముందు..**

హార్వెస్టర్లు వంటి వరి కోత యంత్రాలు రాకముందు వరి కోతల సమయంలో కోడవలకు ఎక్కడలేని గిరాకీ ఉండేది. వ్యవసాయంలో యంత్రీకరణలో సంప్రదాయ వ్యవసాయ పనిముట్లు కనుమరుగైపోయాయి. వీటి బాటలో కొడవలి కూడా చేరింది. దశ్శబ్దాలుగా వరికోతలకు కోడవలే ఆధారం. వరి కోతలు మొదలయ్యాయి అంటే రైతులు, వ్యవసాయ కూలీలు కొత్త కొడవళ్ళ కోసం కమ్మరి కొలిమి వద్ద బారులు తీరేవారు. పాత కోడవలకు పదును పెట్టడం కక్కుళ్ళు కోయించడం చెక్క పిండి వేయించడం కొత్త కొడవళ్ళు తయారు చేసుకునేవారు. దీంతో కమ్మరులకు చేతినిండా పని ఉండేది. ప్రస్తుతం వరికోత యంత్రాలు రావడంతో కొడవల్లకు పనిలేకుండా పోయింది.

**వరి సాగులో యంత్రాల జోరు..**

తక్కువ సమయంలో ఎక్కువ పని చేసేందుకు అలాగే పెట్టిన పెట్టుబడి రాబట్టేందుకు రైతులు యంత్రాలపై ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు వరికోత పనులు నెలలకు పైబడి సాగుతుండేవి. వరికోత కోయడం, మొదలు పెట్టడం, పడుగుపెట్టిన పశువులతో తొక్కించి ధాన్యాన్ని గాలికి ఎగరబోయడం ఇలా ఒక్కదానికొకటి తీరుబాటగా పనులు జరిగేవి. కాలక్రమేని వచ్చిన యంత్రాలతో ఒక్కరోజులోనే ధాన్యం ఇంటికి చేరుతుంది.

**రైతులకు తగ్గిన ఖర్చు..**

గతంలో కోతలు కోసి ఉప్పలు వేసి కల్లాల నుంచి ధాన్యం ఇంటికి వచ్చేసరికి ఎకరాకు సుమారు రూ.8వేలు ఖర్చు అయ్యేది. ప్రస్తుతం యంత్రాలతో రూ.3వేలు మాత్రమే ఖర్చవుతుంది.

**కోత యంత్రాలరాకతో కనుమరుగు..**

వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతుల తో సంప్రదాయ పద్ధతులు కనుమరుగవుతున్నాయి. దీనిలో భాగంగా వరికోతకు యంత్రాల వినియోగం బాగా పెరి గింది. ఇటీవల కాలానికి ముందు పశువుల మేత కోసమే నా కొందరు రైతులు కూలీలతో వరి కోతలు కోయిం చేవారు. రానురాను కూలీలు కొరత అధిగమించడంతో రైతులంతా వరికోత యంత్రాలపైనే ఆధారపడుతున్నారు. దీంతో కొడవళ్లను కొనేనాధుడు కనిపించడం లేదు.

**సాగు సులభంతరం: ఓరుగంటి ఉప్పలయ్య (రైతు ఉప్పరగూడెం)**



**ఆధునిక యంత్రాలతో సాగు సులువుగా త్వరగా అయిపో తున్నాయి. అత్యాధునిక యంత్రాల రాకతో కూలీల కొరత పెట్టుబడి తగ్గి వ్యవసాయ లాభసాటిగా మారుతుంది. వ్యవసాయంలో యంత్రీకరణలో పెరగడంతో కొడవలి వా డకం బాగా తగ్గిపోయిన మాట వాస్తవమే. చిన్న రైతులు, కూలీలు ఇంకా ఎన్ని ఇంకా కొన్ని పనులకు, కలుపు, ప్రత్యేకమైన పంటలు కోయడానికి కొడవలికి ఇంకా వినియోగిస్తూనే ఉన్నాం.**



# జనభేరి మోగించి సమస్యలను పరిష్కరించుకుందాం

(మొదటిపేజీ తరువాయి..)

కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాచాల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు చింతపల్లి సతీష్ గౌడ్, పాండురంగ యాదవ్, గోటూరి రవీందర్, వివి గౌడ్, కొన్నూర్ గూడుషా, దేవర శివ, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, ధర్మేందర్, ఆస్కని రమేష్, అక్కల మల్లేష్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, యశ్వంత్, శ్రీనివాస్ గౌడ్, రేనట్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం



**కొడకండ్ల, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 27:** ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గణ విజయం సాధించాలని యూత్ అధ్యక్షులు దారావత్ రాజేష్ నాయక్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం కొడకండ్ల మండలంలోని రేగుల తండా గ్రామ యూత్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. అనంతరం యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రతి గ్రామ యూత్ నాయకులు మన ప్రజా ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు, అర్థమయ్యే విధంగా వివరిస్తూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలలన్నారు. పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని, రానున్న స్థానిక ఎలక్షన్లో అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులను గెలిపించుకోవాలి ఎంపీ టీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసు కోవాలి పార్టీలో క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రవి, రేగుల తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భిక్షపతి రేగుల తండా గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ సాగర్, మల్సూర్, నవీన్, సాయి, రజినీకాంత్, నవీన్, ప్రసాద్, యాకన్న, నిఖిల్, ప్రకాష్, సురేష్, సీనియర్ నాయకులు గణేష్, నిమ్మ, నెహ్రూ, దళపతి, సోమన్న, లక్పతి తదితరులు పాల్గొన్నారు.

## 31 జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 27:** 31 హైదరాబాదులో జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెనిన్ అన్నారు. మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రజతోత్సవ వేడుకల గోడపత్రికను 143 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెనిన్ ఆధ్వర్యం లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టుతో కలిసి వారు మాట్లాడుతూ.. ఈ నెల 31న హైదరాబాద్ ప్రాంతంలోని స్థానిక



జలవిహార్ ఆడిటోరియం నెక్లెస్ రోడ్డు వేదికలో ఏర్పాటు చేయబోయే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం 25వ వసంతాల సంబరాలను జరుపుకుంటున్న తరుణంలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన జర్నలిస్టు మిత్రులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి ముందుంటుందని తెలు పుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ తీగల కృష్ణారెడ్డి, 143జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వినోద్ రెడ్డి,జర్నలిస్టు సంఘం నాయకులు దేవరకొండ కృష్ణ ప్రసాద్, నన్నపు రాజు నారాయణ రాజు, ఆకుతోట యాకయ్య, సదాశివుడు, సిరికొండ విక్రమ్, ఇమ్మడి రాంబాబు, బందు శ్రీధర్, సాదు సుమన్, మహమ్మద్ అమీర్, వెల్తూరి పూర్ణచం దర్, నాల్లం శ్రీనివాస్, యశ్వంత్, ఓరుగంటి సైదులు, రమాకాంత్, శివ, మనోహరస్వామి పాల్గొన్నారు.

